


hindustanmedia333@gmail.com APTEL / 2004 / 19136

# హిందుస్థాన్ మీడియా

తెలుగు దిన పత్రిక

సామాన్యుడి నేస్తం




ఎడిటర్ : తాడెం. ప్రశాంత్ సిద్దిపేట సంపుటి : 1 సంచిక : 17 శనివారం , మే 02, 2026, పేజీలు - 4 వెల :2/-



## నోబెల్ శాంతి బహుమతి రేసులో..

# డొనాల్డ్ ట్రంప్

### 287 మందితో తుది జాబితా?

వాషింగ్టన్: ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ శాంతి బహుమతి-2026 కోసం నామినేషన్ల పర్వం ఆసక్తి రేపుతోంది. ఈ ఏడాది పురస్కారం కోసం మొత్తం 287 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ అయినట్లు నార్వేజియన్ నోబెల్ కమిటీ సెక్రటరీ క్రిస్టియన్ బెర్గ్ హార్ప్‌వికెన్ గురువారం వెల్లడించారు. ఈ జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు కూడా ఉండే అవకాశం ఉందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. ఈ ఏడాది జనవరిలో బాధ్యతలు స్వీకరించిన హార్ప్‌వికెన్ మాట్లాడుతూ తుది జాబితాలో 208 మంది వ్యక్తులు, 79 సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. "ప్రతి ఏటా నామినేషన్ల జాబితాలో ఎంతో మార్పు ఉండటం నన్ను ఆశ్చర్యపరిచింది" అని ఆయన ఒక ఇంటర్వ్యూలో అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఘర్షణలు, అంతర్జాతీయ సహకారంపై ఒత్తిడి ఉన్నప్పటికీ, నోబెల్ శాంతి బహుమతి ప్రాముఖ్యత మరింత పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం జీవిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో శాంతి బహుమతి పాత్ర ఎంతో కీలకం. గతంలో కంటే ఇప్పుడు మరింత మంచి పనులు జరుగుతున్నాయి" అని ఆయన వివరించారు.



## కాళేశ్వరంపై రేవంత్

# మార్క్ యుద్ధం

హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన,అదే సమయంలోవివాదాస్పదమైన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం ఇప్పుడు ఒక కీలక మలుపు తిరిగింది. ప్రాజెక్టు వైఫల్యాలు, నిధుల దుర్వినియోగంపై కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరికొత్త యుద్ధ తంత్రాన్ని సిద్ధం చేశారు. ఈ వ్యవహారాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ- సీబీఐ చేత దర్యాప్తు చేయించడం ద్వార అటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ను, ఇటు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఇరకాటంలో పెట్టే వ్యూహానికి రేవంత్ పదును పెట్టారు.సాధారణంగా ఇలాంటి భారీ ప్రాజెక్టులపై విచారణలు న్యాయపరమైన చిక్కుల్లో చిక్కుకుపోతుంటాయి. దీనిని ముందుగానే పసిగట్టిన రేవంత్ సర్కార్ అత్యంత చాకచక్యంగా వ్యవహరించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా కఠిన చర్యలు తీసుకోవద్దని హైకోర్టు తాజాగా మధ్యంతర ఆదేశాలు ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పంపిన సీబీఐ సిఫారసులో ఆ కమిషన్ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడింది. దీనికి బదులుగా, గతంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన ప్రాథమిక నివేదికలను, ప్రాజెక్టులో జరిగిన నిధుల మళ్లింపు ఆరోపణలను ప్రధాన ప్రాతిపదికగా చూపారు. 9 నెలల కిందటే పంపిన ఈ సిఫారసు ద్వారా సీబీఐ రంగప్రవేశానికి ఉన్న సాంకేతిక అడ్డంకులను ప్రభుత్వం తొలగించింది.



## బుద్ధ పూర్ణిమ శుభాకాంక్షలు తెలిపిన..

# రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ఇవాళ బుద్ధ పూర్ణిమ. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. బుద్ధుడి బోధనలు శాంతి, అహింస, జ్ఞానాన్ని బోధిస్తాయన్నారు. మానవళికి ఆయన బోధనలు మార్గాన్ని చూపాయన్నారు. రాష్ట్రపతి ముర్ము తన ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. బుద్ధపూర్ణిమ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు చెబుతున్నాని, పౌరులందరికీ, బుద్ధ భగవానుడి ఫాలోవర్లకు బెస్ట్ విషెస్ అని ఆమె పేర్కొన్నారు. బుద్ధ భగవానుడు ఈనేలపై అవతరించిన రోజు అని, దయ..కరుణ, శాంతి, అహింస లాంటి ఆయన బోధనలు మానవాళికి మార్గదర్శనం చేస్తాయన్నారు. నేటి సమాజం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, అయితే బుద్ధుడి బోధనలతో ఆ సమస్యలను అధిగమించవచ్చు అన్నారు. బుద్ధుడి ఆశయాలను, ఆదర్శాలను స్వీకరించి శాంతియుత, సమగ్ర సమాజ నిర్మాణానికి సహకరించాలని ముర్ము కోరారు. ప్రధాని మోదీ కూడా ప్రజలకు బుద్ధపూర్ణిమ విషెస్ తెలిపారు. బుద్ధ భగవానుడి ఆదర్శాలకు బలంగా కట్టుబడి ఉన్నామన్నారు. పవిత్రమైన బుద్ధ పౌర్ణమి సందర్భంగా తోటి పౌరులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. శాంతి, కరుణ, సామరస్య మార్గంలో నడవడానికి మనకు స్ఫూర్తినిచ్చే ఈ పవిత్రమైన రోజున, బుద్ధ భగవానుడి జీవితంలో నిక్షిప్తమైన విలువలను స్వీకరించాలనే మన సంకల్పాన్ని పునరుద్ఘాటిద్దామని ప్రధాని మోదీ తన పోస్టులో తెలిపారు.




## ఆర్టీసికి అండగా కాంగ్రెస్

# ప్రభుత్వం

### మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, : ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం మాదిరి వారు సమ్మె పట్టించుకోకుండా ఉండలేదన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని తెలిపారు. 140 సంవత్సరాలుగా ఏదో ఒక హక్కు డిమాండ్‌తో మేడే నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు వెళ్తే వారి ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి వర్గం కార్మిక సంఘాలతో చర్చించి పలు అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకున్నామని ప్రస్తావించారు.




ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున ఖర్గే

## కర్ణాటక సీఎం పదవిపై

# కన్ఫ్యూజన్‌కు త్వరలో తెర


ఢిల్లీ:కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున ఖర్గే మరోసారి స్పందించారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉండబోదని తెలిపారు. నాయకత్వ సమస్యపై నెలకొన్న గందరగోళాన్ని పార్టీ అధిష్ఠానం కూడా త్వరలోనే నివృత్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సిద్ధరామయ్య సీఎంగా కొనసాగుతారని, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉండవచ్చని చెప్పారు.కర్ణాటక కాంగ్రెస్ నాయకులు తనను, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి వారి అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. లోక్‌సభలో ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు సరైన సమయంలో ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ఇదిలావుంటే మల్లికార్జున ఖర్గే ముఖ్యమంత్రి పదవి చేపడితే స్వాగతిస్తామని కర్ణాటక హోంమంత్రి జీ పరమేశ్వర అన్నారు. ఈ ప్రకటనపై కూడా ఖర్గే స్పందించారు. ముఖ్యమంత్రి కుర్చీ ఖాళీగా లేదని, కాబట్టి అలాంటి చర్చకు తావులేదని స్పష్టంచేశారు.



## శంషాబాద్ ఓఆర్ఆర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

# ఆరుగురి మృతి

హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శంషాబాద్ వద్ద టర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై వేగంగా వచ్చిన ఓ కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. టీఎస్ 23ఎఫ్ 2298 నెంబర్ కలిగిన మారుతి సుజుకీ వాగనార్ కారు పెద్దగోల్కొండ నుంచి శంషాబాద్ వెళుతోంది. వేగంగా దూసుకొచ్చిన కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టి నుజ్జునుజ్జయింది. దీంతో లారీకి వెనుక భాగంలో ఇరుక్కుపోయింది. ప్రమాదం జరిగినప్పుడు కారులో ఏడుగురు ఉన్నారు. ఘటనాస్థలంలోనే ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కొన ఊపిరితో ఉన్న మహిళను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



## పవన్ ఖేరాకు ఊరట..

# ముందస్తు బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు ఊరట లభించింది. సుప్రీంకోర్టు ఇవాళ ఆయనకు ముందస్తు బెయిల్‌ను మంజూరీ చేసింది. అస్సాంలో నమోదైన పరువునష్టం, ఫోర్జరీ కేసులో ఆయనకు ఊరట దొరికింది. జస్టిస్ జేకే మహేశ్వరి, ఏఎస్ చందూర్కర్ ధర్మాసనం ఈ కేసులో ఆదేశాలు ఇచ్చింది. ముందస్తు బెయిల్ జారీ చేసేందుకు గౌహతి హైకోర్టు నిరాకరించిన విషయం తెలిసిందే. అయితే ఆ తీర్పును సుప్రీంకోర్టు పక్కనపెట్టేసింది. అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ భార్య రినికి భుయాన్‌కు పలు దేశాల్లో పాస్‌పోర్టులు, ఆస్తులు ఉన్నట్లు ఇటీవల పవన్ ఖేరా ఆరోపించారు. ఆ ఆరోపణల నేపథ్యంలో ఖేరాపై అస్సాంలో పోలీసు కేసు పెట్టారు. ఏప్రిల్ 7న ఢిల్లీలోని ఖేరా ఇంటికి అస్సాం పోలీసులు వెళ్లారు. కానీ అక్కడ ఆయన ఉన్నట్లు గుర్తించలేదు. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ఖేరా దరఖాస్తు చేసుకున్నారు.




## భబానీపూర్ స్ట్రాంగ్‌రూమ్‌లో

# మమతా బెనర్జీ..

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో హైడ్రామా చోటుచేసుకున్నది. ఈవీఎంలను ట్యాంపర్ చేస్తున్నట్లు తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. దీంతో ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ ఓ స్ట్రాంగ్‌రూమ్‌లో బైఠాయించారు. ఆ పార్టీకి చెందిన కార్యకర్తలు కూడా ధర్నాలో పాల్గొన్నారు. బెంగాల్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. మే 4వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. భబానీపూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని సాకావత్ మెమోరియల్ స్కూల్‌లో ఉన్న కౌంటింగ్ సెంటర్‌కు ఆమె గురువారం సాయంత్రం వెళ్లారు. సుమారు నాలుగు గంటల పాటు ఆమె స్ట్రాంగ్‌రూమ్‌లో గడిపారు. రాత్రి 12.07 నిమిషాలకు ఆమె ఆ రూమ్ నుంచి బయటకు వచ్చారు. పోటీలో ఉన్న అభ్యర్థి కానీ, లేక ఓ ఏజెంట్ కానీ ఉండవచ్చు అని ఆమె అన్నారు. ఓ సీసీటీవీ ఏర్పాటుకు కూడా ఆమె ఆదేశించారు. పారదర్శకత అవసరం అని, ప్రజలు వేసిన ఓట్లను రక్షించాలని, ఫిర్యాదులు రావడంతో ఇక్కడకు వచ్చామనన, తొలుత కేంద్ర బలగాలు తన ఎంట్రీకి అవకాశం ఇవ్వలేదని, ఒకవేళ ఏదైనా ట్యాంపరింగ్ ప్రక్రియ జరిగితే, దాన్ని సహించబోమన్నారు. స్ట్రాంగ్‌రూమ్‌లో కూర్చుకున్న మమతా బెనర్జీ వీడియోపై బీజేపీ నేత సువేందు అధికారి స్పందించారు. స్ట్రాంగ్‌రూమ్‌లో దీదీ ఉన్నంత వరకు తమ ఎలక్షన్ ఏజెంట్ అడ్వకేట్ సుర్యానిల్ దాస్ ఉంటారన్నారు. ఎటువంటి తప్పుడు విధానాలను ఆమె అవలంబించబోదన్న ఆశిస్తున్నట్లు తెలిపారు. రూల్స్‌కు వ్యతిరేకంగా ఏం చేసినా సహించేది లేదన్నారు. ట్యాంపరింగ్ ఆరోపణలను ఎన్నికల సంఘం కొట్టిపారేసింది. స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రతంగా ఉన్నట్లు ఈసీ చెప్పింది. రూల్స్ ప్రకారమే అన్ని చర్యలు తీసుకున్నట్లు చెప్పింది.




## రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక

# ప్రభుత్వం

- సిగాచిలో 60 మంది చనిపోతే దిక్కులేకుండా పోయింది
- 120మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారు
- కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ సర్కార్
- బిఆర్ఎస అధికారంలో ఉండగా కార్మిక సంక్షేమాన్ని అమలు చేశాం
- మరో రెండేళ్లు ఆగితే మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే
- మేడు ఉత్సవాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సరైన పని దినాలు, వసతులు కల్పించక ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు.సఫాయిల శ్రమను.. సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక సర్కార్ నడుస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ బాధితులయ్యారు. మంత్రుల జీతాల్లో కోత వేసి ఇస్తామనడానికి వాళ్లు వరద బాధితులా అని అన్నారు. రాష్ట్రంలో 120 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. రెండేళ్లు భరించండి.. కేసీఆర్ వచ్చి కార్మికులకు మేలు చేస్తారని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్నదని, నగరంలో రోడ్లు, వంతెనల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కార్మికులకు ఉచిత రైళ్లను కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో అవినీతి వల్ల, అసమర్థత వల్ల ఎస్ఎల్‌బీసీ కుప్పకూలిపోయి చనిపోయిన కార్మికులను అప్పగించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా సిగాచీ పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగి 60 మంది సజీవదహనం అయితే పట్టించుకున్న నాథులే లేరని దుయ్యబట్టారు. కోటి రూపాయల నష్టపరిహారం ఇస్తామని రేవంత్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. నగరంలో వలసవచ్చి నివాసమేర్పచుకున్న కార్మికుల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చి రోడ్డుపాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు, ఎగవేతలు, పేల్చివేతలు మాత్రమే జరుగుతున్నవని తెలిపారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, ఎన్నికలకు ముందు దాన, వీర, శూర కర్ణ. ఎన్నికల తరువాత కుంబకర్ణ పాత్రను పోషిస్తున్నాడని దుయ్యబట్టారు. కోవిడ్ సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే.. తాము రోడ్లు, వంతెనలు పూర్తి చేశామన్నారు. 'తెలంగాణ అంటే ప్రేమ ఉంది కాబట్టే.. లాక్‌డౌన్‌లో రోడ్లు, వంతెనలు నిర్మించాం.

# మే డే స్ఫూర్తితో సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి











**-రాళ్లబండి శశిధర్ పిలుపు.**
**-సిపిఎం చేర్యాల కార్యాలయం వద్ద ఎర్రజెండా ఆవిష్కరణ.**

చేర్యాల మే 01హిందూస్థాన్ మీడియా

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో ప్రజల హక్కుల పరిరక్షణ కోసం, కార్మిక చట్టాల రక్షణ కోసం పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు సంఘటితమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్య వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున 140వ మేడే సందర్భంగా చేర్యాల పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి వివిధ కూడళ్లలో ఎర్ర జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం చేర్యాల కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం కార్యక్రమానుద్దేశించి సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ మాట్లాడుతూ 1886 సంవత్సరంలో మే ఒకటవ తేదీన కార్మిక వర్గం అమెరికాలో చికాగో నగరంలో పెద్ద ఎత్తున ఐక్యమై ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, సౌకర్యాల కల్పన లాంటి అనేక హక్కుల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసి హక్కులు సాధించుకున్నారని ప్రపంచవ్యాప్తంగా మేడే స్ఫూర్తితో ప్రపంచ కార్మికులంతా ఐక్యమై కార్మిక చట్టాలను సాధించుకున్నారని తెలిపారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మతోన్మాద శక్తులు ప్రజలను కార్మిక వర్గాన్ని మతాలు, కులాల, ప్రాంతాల పేరుతో ఐక్యతను విచిన్నం చేసి 46 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తెచ్చారని పనిగంటలను పెంచి కనీస వేతనాలు అమలు కాకుండా ఉద్యోగ భద్రత లేకుండా శ్రామిక ప్రజల శ్రమను దోచుకునే విధంగా పెట్టుబడుదారులకి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రూపొందించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా సంఘటితమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పార్టీ కార్యాలయం వద్ద సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పాత బస్టాండ్ వద్ద బండ కింది అరుణ్ కుమార్,ఒకటో వార్డులో ఆముదాల నర్సిరెడ్డి,అంగడి బజార్లో బోయిన మల్లేశం, పెద్దమ్మ గడ్డ లో ముస్త్యాల ప్రభాకర్, తొమ్మిదవ వార్డులో షిరిడి మల్లయ్య, సుందరయ్య కాలనీలో దండ బోయిన నవీన్,మార్కెట్ యార్డు వద్ద చంద్రారెడ్డి జెండావిష్కరణ కార్యక్రమాలు చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో బూడిద గోపి జనగామ మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి సిపిఎం నాయకులు పోలోజు శ్రీహరి ఇప్పకాయల శోభ, రాళ్ల బండి భాస్కర్, రంజిత్ రెడ్డి, నారాయణ గుప్త, జోకయ్య కోఆప్షన్ నెంబర్ ఇబ్రహీం, సత్యనారాయణ రామచంద్రం, మహేష్, ప్రవీణ్, రాజు, మైసయ్య, కనకలక్ష్మి, వెంకటేష్, రమ,ఆంజనేయులు, తిరుపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**-సిపిఎం సిద్దిపేట జిల్లా కార్య వర్గ సభ్యులు సత్తిరెడ్డి పిలుపు**

కొమురవెల్లి మే 01 హిందుస్థాన్ మీడియా

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కార్మిక చట్టాల రక్షణ కోసం ప్రజలు కార్మికులు సంఘటితమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు.ఈరోజు 140వ మేడే సందర్భంగా కొమురవెల్లి పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కొమురవెల్లి లోని పోలీస్ బొమ్మ స్కూల్ వద్ద ఉన్న సిపిఎం జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాలలో జెండాలు ఆవిష్కరించి మండల కేంద్రంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ 1886 సంవత్సరంలో మే 1వ తేదీన కార్మిక వర్గం అమెరికాలోని చికాగో నగరంలో పెద్ద ఎత్తున ఐక్యమై 8 గంటల పని కోసం కనీస వేతనాల అమలు కోసం ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పన లాంటి అనేక హక్కుల కోసం పోరాడి ప్రాణ త్యాగం చేసి హక్కులు సాధించుకున్నారని ప్రపంచవ్యాప్తంగా మేడే స్ఫూర్తితో ప్రపంచ కార్మికులంతా ఐక్యమై కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద శక్తులు ప్రజలను కార్మిక వర్గాన్ని మతాలు కులాలు ప్రాంతాల పేరుతో ఐక్యతను చిన్నం చేసి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని పని గంటలను పెంచి కనీస వేతనాలు అమలు కాకుండా ఉద్యోగ భద్రత లేకుండా శ్రామిక ప్రజలను దోచుకునే విధంగా పెట్టుబడిదారులకి కార్పొరేట్ శక్తులకి అనుకూలంగా చట్టాలను పొందించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా సంఘటితమై ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి అత్తిని శారద దాసరి ప్రశాంత్ మండల నాయకులు తేలు ఇస్తారి, సాయిలు, బాలకిషన్, మల్లేశం, బిక్షపతి, రమేష్, యాదయ్య, రవీందర్ తాడూరి భరత్ కుమార్ ప్రశాంత్ నరేష్ ప్రశాంత్ బాబు మాదాసు యాదయ్య, రామ్ రెడ్డి సున్నం యాదగిరి,రాజు,కనకయ్య, అశోక్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి

**-బెజ్జంకి సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ పిలుపు**

మే 01 హిందూస్థాన్ మీడియా

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మేడే' స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని సీపీఐ బెజ్జంకి మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం లో నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. చారిత్రాత్మక పోరాటాల ఫలితం ఈ హక్కులు"8 గంటల పనిదినం కోసం, బానిసత్వ విముక్తి కోసం, పెట్టుబడిదారీ ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం రక్తం చిందించి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. . నాడు బ్రిటిష్ కాలంలో ఎన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం తుంగలో తొక్కడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి, శ్రామికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు కుట్ర చేస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ సంపదను దోచిపెడుతోందని ఆరోపించారు. పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తూ.. సామాన్యులపై గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని మోపుతూ పేద, మధ్యతరగతి వర్గాల పొట్ట కొడుతోందని విమర్శించారు. కేంద్రం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలకు, సమాజంలో చిచ్చుపెట్టే మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రతి కార్మికుడు పోరాడాలని బాబురావు పిలుపు నిచ్చారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రెండో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని. సామాజిక మార్పు కోసం, శ్రామిక లోకపు హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## చదువు, విజ్ఞానం తోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు :గ్రామ సర్పంచ్ శ్రీనివాస్




సిద్దిపేట మే 01 హిందూస్థాన్ మీడియా

సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి వరదరాజులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు బాకీ చంద్ర బాను ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన కుమారి శ్రీవల్లి, ద్వితీయ స్థానం పొందిన కుమారి నిహారిక మరియు హర్షిత్ రెడ్డిని సన్మానించారు. ఇతర విద్యార్థులకు కూడా ప్రోత్సాహకంగా చిన్నపాటి సన్మానాలు చేశారు. సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే కష్టపడటం చాలా ముఖ్యమని తెలిపారు. చదువు మాత్రమే కాకుండా విజ్ఞానం కూడా సమానంగా అవసరమని, విద్యార్థులు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనుకడుగు వేయకుండా తమ లక్ష్యాలను సాధించాలన్నారు.అలాగే 100 శాతం ఫలితాలు సాధించినందుకు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, మల్లేశం, నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, తల్లిదండ్రులు ఐలయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు మండల కేంద్రలో ఘనంగా మే డే



మద్దూరు మే 01 హిందూస్థాన్ మీడియా

సిద్దిపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజున 140 వ మేడే ఘనంగా నిర్వహించారు సందర్భంగా సిపిఎం మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్దా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి ఎర్ర జెండాను ఆవిష్కరించారు అనంతరం సిపిఎం మండల కార్యదర్శి ఎండీ షఫీ అధ్యక్షణ జరిగిన సమావేశం లో సి పి యం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ నాడు కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పనిగంటలు తగ్గించాలని చికాగో నగరంలో జరిగిన పోరాటం తో పుట్టిన ఎర్ర జెండా ఆ స్ఫూర్తి తో అనేక దేశాల్లో అధికారంలోకి అధికారంలోకి వచ్చిందని అలాగే అనేక కార్మిక చట్టాలు సాధించుకున్నారని తెలిపారు అలాగే మేడే సందర్భంగా మద్దూరు మండలం లోని అన్ని గ్రామాల్లో కార్మికులు పెద్ద ఎత్తున ఎర్ర జెండాలు ఎగురావేషారని తెలిపారు మద్దూరు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం గారు మండల కేంద్రంలో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ గొట్టే మల్లయ్య ను శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు బేజాడి మల్లారెడ్డి, నారదాసు కనకయ్య, కొండూరి ఎల్లస్వామి, వేల్పుల విజయ్, సోషల్ మీడియా ఇంచార్జ్ పిట్టల నరేష్, సిపిఎం సానుభూతిపరులు బోయిని మనోహర్,నాయకులు అల్ల రమేష్, ఇరుమల్ల రమేష్,పిడిశెట్టి సాయిలు, పిడిశెట్టి రాజు గుడ్ల రమేష్, జక్కుల ఎల్లయ్య, బియ్య మహేష్, చిలుక శ్రీను,,బుచ్చయ్య లతో పాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

## గోరక్షకుల పేరుతో గోభక్షకుల అక్రమాలు వెలుగులోకి

మద్దూరు మే 01 హిందూస్థాన్ మీడియా



సిద్దిపేట జిల్లా మద్దూరు మండలంలో అక్రమంగా పశువులను గోవధశాలకు తరలిస్తున్న ఘటన కలకలం రేపుతోంది. మూడు రోజుల క్రితం హుస్నాబాద్ అంగడి ప్రాంతం నుంచి డీసీఎం వాహనంలో పశువులను తరలిస్తున్నట్లు గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ఇచ్చిన సమాచారంతో మద్దూరు పోలీసులు వాహనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు వివరాలు సేకరించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన ఓ బీజేపీ నాయకుడు పార్టీ పేరు ఉపయోగించుకుంటూ కటిక వ్యాపారస్తులతో కుమ్మక్కై ప్రతి వారం పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. గోరక్షకులు ఎక్కడ వాహనాన్ని అడ్డుకున్నా, స్థానిక నాయకులకు ఫోన్ చేసి వాహనాన్ని విడిపించుకునేవాడని తెలిసింది.ఈ ఘటనపై మద్దూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సమాచారం. గోరక్షణ పేరుతోనే ఇలాంటి అక్రమాలకు పాల్పడటం పట్ల మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై వాహన యజమానిని సంప్రదించగా, తన వాహనాన్ని తిరుపతి అనే వ్యక్తికి లీజుకు ఇచ్చినట్లు, తనకు ఈ వ్యవహారంతో సంబంధం లేదని తెలిపారు. మరోవైపు మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్‌ను సంప్రదించగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ధృవీకరించారు.

## రసులాబాద్ సర్పంచ్ ను సన్మానించిన మోకుదెబ్బ జాతీయ నాయకులు



కొమురవెల్లి మే 01హిందుస్థాన్ మీడియా

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రాసులాబాద్ గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ లను శుక్రవారం రోజు సిద్దిపేట జిల్లా మొకుదెబ్బ అధ్యక్షులు వారి నివాసంలో శాలువాలతో జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. రాసులాబాద్ నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పడ్డాక మొట్టమొదటి సర్పంచ్ గా మోకుదెబ్బ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పచ్చిమడ్ల స్వామిగౌడ్ ఏకాగ్రీవంగా గత ఎన్నికలలో గెలువగ ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో వారి శ్రీమతి పచ్చిమడ్ల అనూష గౌడ్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్, జిల్లా అధ్యక్షులు పచ్చిమట్ల స్వామి గౌడ్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుచ్చంగారి కిషన్ గౌడ్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు బాలగోని రేఖ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు కిష్టాపురం సిద్దా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న'అవార్డు అందుకున్న కర్రోళ్ల నవజీవన్



మే 01హిందుస్థాన్ మీడియా

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో 'దళిత రత్న' పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. బాబు జగజీవన్ రామ్, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ గౌరవప్రదమైన అవార్డులను అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సాంఘిక మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సామాజిక సేవలో విశేష కృషి చేసినందుకు గాను కర్రోళ్ల నవజీవన్ ఈ ప్రతిష్టాత్మక 'దళిత రత్న' అవార్డుకు ఎంపికయ్యారు. మహనీయుల ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ రోజా రమణి మరియు కమిటీ సభ్యుల చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ.. సమాజ అభ్యున్నతికి తోడ్పడే వ్యక్తులను గుర్తించి గౌరవించడం అభినందనీయమని కొనియాడారు. మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ దళితుల సాధికారతకు ఇలాంటి గుర్తింపులు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ మిద్దెపాక సిద్దులు, మహనీయుల ఉత్సవాల కమిటీ సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అవార్డు గ్రహీత కర్రోళ్ల నవజీవన్‌ను పలువురు అభినందించారు.

## అవార్డు గ్రహీత ఆలేటి రమేష్‌ను అభినందించిన ఉప్పల్ అడిషనల్ డీసీపీ వెంకట రమణ



మే 01హిందుస్థాన్ మీడియా

ఇటీవల డా. బీఆర్ అంబేద్కర్ సేవా స్ఫూర్తి జాతీయ అవార్డు అందుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పీఏ ఆలేటి రమేష్‌ను ఉప్పల్ అదనపు డీసీపీ వెంకట రమణ అభినందించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో రమేష్ చేస్తున్న సేవలను గుర్తిస్తూ మనం ఫౌండేషన్ ఆయనకు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా రమేష్ సేవలను అధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సీఐ వెంకన్న, ప్రదీప్ కుమార్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, గొల్లు రీ అంజయ్య, మదర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చారి ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొని రమేష్‌ను అభినందించారు.

# మేడే స్ఫూర్తితో కార్మికుల ఐక్య ఉద్యమానికి పిలుపు

బెల్లంపల్లి,మే01హిందూస్థాన్ మీడియా

మేడే సందర్భంగా కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఎంసిపిఐ(యు)పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న పాలక ప్రభుత్వాలకు గట్టి బుద్ధి చెప్పి,కార్మిక రాజ్య స్థాపన దిశగా పోరాటాలను ఉద్ధృతం చేయాలని వారు పేర్కొన్నారు.శుక్రవారం బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల,కన్నెపల్లి, తాండూర్ మండలాలతో పాటు బెల్లంపల్లి పట్టణ మార్కెట్ ప్రాంతంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట, కన్నాల కొత్త బస్టాండ్ చౌరస్తాలోని అమరవీరుల స్థూపం,పార్టీ కార్యాలయం,అలాగే కొత్తపల్లి గ్రామంలో 141వ మేడే సందర్భంగా ఎంసిపిఐ(యు)పార్టీ జెండాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి,ఏఐసిటియు రాష్ట్ర నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు.1886లో చికాగో నగరంలో జరిగిన కార్మికుల పోరాటాలను గుర్తుచేసుకుంటూ,కార్మికుల ఐక్యతే సమాజ మార్పుకు మార్గమని తెలిపారు.దేశంలో కార్మిక చట్టాలను



కాలరాస్తూ,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరంగా మార్చి,కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను తీవ్రంగా విమర్శించారు.నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోందని,ప్రజా,కార్మిక, రైతు వ్యతిరేక పాలన కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.కష్టజీవుల రాజ్యం కోసం చివరి వరకు పోరాటం కొనసాగించాలని,ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ



పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,మహిళా సమాఖ్య నాయకులు దుర్గలక్ష్మి,కామెర పద్మతో పాటు పార్టీ నాయకులు మహేష్,రాజశేఖర్,మల్లేష్,సతీష్,రాజ సులోచన,రాధ,అమర్త్య,రామకృష్ణ,దుర్గం రాజేశ్వరి, దుర్గం గంగక్క,జుమిడి రాజ్ కుమార్,ధర్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన్ కల్ గ్రామంలో మట్టి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం







మేడ్చల్,మే మే 01హిందూస్థాన్ మీడియా

ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని నూతన్ కల్ గ్రామంలో భారత వరి పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో మట్టి ఆరోగ్య నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు.రైతులు తమ నేలను తామే సులభంగా పరీక్షించుకునేందుకు భారత వరి పరిశోధనా సంస్థ అభివృద్ధి చేసిన ప్రత్యేక మట్టి పరీక్ష పరికరాన్ని పరిచయం చేసి ఈ పరికరం ద్వారా భూమిలోని పోషక స్థాయిలను గుర్తించి,సరైన ఎరువుల వినియోగంపై శాస్త్రీయ నిర్ణయాలు తీసుకునే విధానాన్ని వివరించారు.ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్త డా.బ్రజేంద్ర తన బృందంతో కలిసి మట్టి పరీక్ష పరికరం వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.భారత వరి పరిశోధనా సంస్థ అభివృద్ధి చేసిన ఒక్కొక్కటి రూ.1000విలువ గల 35 మట్టి పరీక్ష పరికరాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ న్యాయ సహాయ కేంద్ర సలహాదారు చీర్ల చంద్రశేఖర్ పీఏసీఎస్ మాజీ చైర్మన్,కౌన్సిలర్ సద్ది సురేష్ రెడ్డి,చిన్నోళ్ల భాస్కర్, నాతి వేణు గోపాల్,మాజీ సర్పంచులు కవితా జీవన్, వరలక్ష్మి అశోక్ గౌడ్,బాల నరసింహ,మాజీ వీఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,రైతులు భగవంత్ రెడ్డి,మహేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, సుదర్శన్, సురేష్ చారి, బాల నరసింహ, నందు, విష్ణు, యాదగిరి, సాయిలు, ఆంజనేయులు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని హక్కులను పరిరక్షించుకోవాలి

-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నిజాంపేట, మే 01హిందుస్థాన్ మీడియా

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే స్ఫూర్తితో ఉపాధి హామీ పనిహక్కులను పరిరక్షించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్,లు పిలుపునిచ్చారు.మేడే నుండి జూన్16జాతీయ గృహ కార్మికుల దినోత్సవం వరకు డిబిఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉపాధి హామీ పని హక్కుల పరిరక్షణ యాత్ర నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో శుక్రవారం నిర్వహించారు.చెరువులో ఉపాధిహామీ పని ప్రదేశంలో పని చేస్తున్న కూలీలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలను,కనీస వేతనాలను చట్టబద్ధం చేశారని గుర్తు చేశారు.కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ ల పేరుతో రద్దు చేస్తుందన్నారు.ఉపాధి హామీ పని హక్కులను పాలకులు హరిస్తున్నారన్నారు.గత 20ఏండ్లుగా అమలవుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ



చట్టాన్ని రద్దుచేసి పని హక్కులను కాలరాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న విబి గ్రాంజి చట్టం పనిహక్కులను కాలరాసి వర్క్ హాలిడే ను ప్రకటిస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలు సంవత్సరంలో ఎప్పుడైనా వంద రోజులు పని చేసుకునే హక్కును తొలగించి 60రోజులపాటు పని ఇవ్వమని జి.రామ్ జి చట్టంలో పేర్కొన్నారని తెలిపారు.పేరుకు పని దినాలను 125 రోజులకు పెంచుతున్నట్లు చెబుతున్నప్పటికీ నిధులను కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వాలపై భారాన్ని మోపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పని హక్కులను అమలు చేయకుండా పెద్ద కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మండల అధ్యక్షులు బేగరి చంద్రం,రేణుక ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నాచారం,దుర్గానగర్,ఎర్రకుంట ప్రాంతాల్లో ఘనంగా మేడే వేడుకలు





-జెండా ఎగరవేసిన టిపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు వి.ఎస్.ప్రకాష్ రెడ్డి

ఉప్పల్, మే 01 హిందుస్థాన్ మీడియా

నాచారం దుర్గానగర్,ఎర్రకుంట ప్రాంతాల్లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.తెలంగాణ టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు వి.ఎస్.ప్రకాశ్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...మేడే సందర్భంగా కార్మికుల హక్కులు,వారి కష్టానికి గౌరవం,సమాన వేతనాలు మరియు సంక్షేమం కోసం కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్మికులే సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు అని,వారి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కలసి కృషి చేయాలని సూచించారు. శ్రామిక,కర్షక కార్మిక రెక్కల కష్టం వెలకట్టలేనిదని వారి త్యాగం అసమానమైనదని తమ శ్రమతో దేశ ప్రగతికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. కార్మిక కర్షక శ్రామిక వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్మిక వర్గాలకు సరియైన న్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వి.ఎస్. చరణ్ రెడ్డి, సునీల్ రెడ్డి, నరసింగ్ రావు,మూర్తి, షరీపుద్దీన్, యూసుఫ్, ఫిరోజ్, నరేష్,చ. నరేష్, శ్రీనివాస్ రెడ్డి, అష్రఫ్, కృష్ణయ్య, బిస్కపతి, ఉమా, విజయ, సునీత,మమత తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు అండగా వైరా ఎమ్మెల్యే..మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



కారేపల్లి,మే01హిందుస్థాన్ మీడియా

రైతు సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తూ, పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పిలుపుమేరకు నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న పంటను కళ్ళాల్లో ఆరబెట్టిన రైతులను నాయకులు నేరుగా కలిశారు.అప్పాయిగూడెం కేంద్రంలోనే విక్రయించండి తెలంగాణ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, ఖమ్మం జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్,బానోత్ రామ్మూర్తి నాయక్,మరియు పాటి నరసయ్య ఈ సందర్భంగా రైతుల వద్దకు వెళ్లి వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. అప్పాయిగూడెంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. దళారులను నమ్మి మోసపోకుండా,ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాల్లోనే పంటను అమ్మి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. నియోజకవర్గ రైతుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నిరంతరం శ్రమిస్తున్నారని, రైతులకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని నేతలు హామీ ఇచ్చారు. చీమలపాడు కళ్ళాల్లో ఆరబోసిన మొక్కజొన్న నాణ్యతను పరిశీలించి, వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు."రైతు కష్టపడి పండించిన పంటకు సరైన ధర దక్కినప్పుడే వ్యవసాయం పండుగలా మారుతుంది. ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో ప్రతి ఒక రైతుకు న్యాయం జరిగేలా చూస్తాం..ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, స్థానిక నాయకులు,రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

మందమర్రి,మే01హిందుస్థాన్ మీడియా

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మందమర్రి పట్టణంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ రంజిత్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐఎన్టీయూసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ. 1886లో చికాగోలో జరిగిన కార్మిక ఉద్యమ ఫలితంగానే మేడే ఆవిర్భవించిందని తెలిపారు. అప్పటి వరకు అమల్లో ఉన్న16గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడి,నేడు ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించారని పేర్కొన్నారు.ఆ హక్కులను సాధించిన చికాగో అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ అసంఘటిత రంగ కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కోటి 25లక్షల అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు,ఆరోగ్య భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ముఖ్యంగా క్యాబ్,గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టం ద్వారా ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, ఆరోగ్య సదుపాయాలు లభించే అవకాశాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు .కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నదని విమర్శించారు.కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించడం ద్వారా ఉద్యోగ భద్రతను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని, సమ్మె హక్కులు, పిఎఫ్,పెన్షన్ వంటి సదుపాయాలపై ప్రభావం పడుతోందని తెలిపారు.ఈ చట్టాల రద్దు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం సీనియర్ ఆటో కార్మికుడు రాజేశం చేత మేడే జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు దేవి భూమయ్య, ఈదునూరి బాపూ, శివ,అగర్వాల్, శ్రీనివాస్, రాకేష్, జమీల్ ఖాన్, మహేందర్ తదితరులు, కాంట్రాక్టు కార్మికులు,ఆటో యూనియన్ నాయకులు,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రమజీవుల త్యాగాలకు ప్రతీక..కార్మిక వర్గం రక్తంతో రాసుకున్న చరిత్ర మే'డే

-ఏఐటియుసి,సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

మందమర్రి,మే01హిందుస్థాన్ మీడియా

141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మందమర్రి ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి),భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం ఏరియా ఏఐటియుసి కార్యాలయం వద్ద ఎర్రజెండాను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్ లు మాట్లాడుతూ...మేడే అనేది కార్మిక వర్గం రక్తంతో రాసుకున్న చరిత్ర అని, శ్రమజీవుల త్యాగాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రస్తుత పాలకులు కార్మిక హక్కులను కాలరాస్తూ, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పగిస్తున్నారని విమర్శించారు.సింగరేణి యాజమాన్యం కార్మిక సమస్యలపై స్పందించకుండా కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెడికల్ బోర్డు పాత విధానంలో ఏర్పాటు చేసి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని,సొంతింటి కల నెరవేర్చాలని,పెర్క్స్‌పై ఇన్కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే జూన్ నెలలో మెరుపు సమ్మెలు చేపడతామని హెచ్చరించారు.మేడే స్ఫూర్తిని పురస్కరించుకుని పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎర్రజెండాలు ఎగరవేసి అమర వీరులకు నివాళు లర్పించారు.యూనియన్ కార్యాలయం నుంచి అమరజీవి వీటి అబ్రహం స్తూపం వరకు ఎర్ర చొక్కాలు ధరించి భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం,పెద్దపెల్లి బానయ్య,టేకుమట్ల తిరుపతి,ఎగ్గేటి రాజేశ్వరరావు,పిట్ కార్యదర్శిలు గాండ్ల సంపత్,మర్రి కుమారస్వామి,కలువల శ్రీనివాస్,పారిపెల్లి సంజీవ్ కుమార్,సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజు,సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు రాయబారపు వెంకన్న, బండారి రాజేశం,తాళ్లపల్లి వీరయ్య,ఎండి రసూల్,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, విక్రమ్ సింగ్, తోట వెంకటస్వామి,అన్ని గనుల డిపార్ట్మెంట్ల సేఫ్టీ కమిటీ, పిట్ కమిటీ నాయకులు,యూనియన్ నాయకులు,పిట్ కార్యదర్శులు,సేఫ్టీ కమిటీ సభ్యులు,కార్మికులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# 140వ మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం

-సమాన పనికి సమాన వేతనంకై ఉద్యమీద్దాం...
-మేడే వారోత్సవాలు జయప్రదం చేయండి..

శివంపేట,మే01హిందుస్థాన్ మీడియా

శివ్వంపేట మండల కేంద్రంలో 140వ మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా సిఐటియు జెండావిష్కరణలు ఘనంగా ఎగరవేయడం జరిగిందని ఆయన అన్నారు.చిన్న గొట్టిమకుల, గోమారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో,విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ రంగం కార్మికుల ఆధ్వర్యంలో గూడూరు, చండి,దొంతి,చెన్నపూర్ గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో వివిధ రంగాల కార్మికులతో సిఐటియు జెండాలో ఆవిష్కరణ జరిగాయని,ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చిన గత 13 సంవత్సరాల నుండి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని దేశంలో సంఘటిత అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక చాలా ఇబ్బంది గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సువర్ణ, హమాలి నాయకులు ముత్యాలు, ఆశారంగం మండల నాయకులు రేణుక, విద్యుత్ రంగం జిల్లా అడ్వైజర్ స్వామి, సలీం, అశోక్ ప్రవీణ్ , మహేష్ మిషన్ భగీరథ రంగం నాయకులు నర్సింలు, స్వామి, గ్రామపంచాయతీ మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, శంకర్,ఆటో యూనియన్ నాయకుల ఆంజనేయులు అనిల్, శంకర్, లక్ష్మి,కుమ్మరి కృష్ణ, ఆంజనేయులు, వసంత, నర్సమ్మ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## హజ్ యాత్రకు వెళుతున్న గౌస్ కు సత్కారం



మందమర్రి,మే01 హిందుస్థాన్ మీడియా

పవిత్ర హజ్ యాత్రకు బయలుదేరుతున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ఎం.డి గౌస్ బాయ్ (వాల్ మేన్)ను పట్టణంలోని మదీనా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో చిరు సత్కారం నిర్వహించారు.పట్టణంలోని రెండోవ జూన్ మదీనా మజీద్ ప్రాంగణంలో శుక్రవారం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ఎం.డి గౌస్ ను శాలువాతో సత్కరించి,తమ అభిమానం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన హజ్ యాత్ర సాఫల్యంగా సాగాలని,అక్కడ సమస్త మానవాళి శాంతి, సుఖసంతోషాల కోసం ఆ భగవంతుణ్ణి ప్రార్థించమని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సదర్ ఎం.డి బషీర్, ప్రధాన కార్యదర్శి ఎం.డి షరీఫ్,సభ్యులు ఎం.డి హోలీహైదర్,ఎం.డి కాజా,ఎం.డి ఇస్మాయిల్, షేక్ మమ్మద్ సాబ్,హైమద్ ఖాన్,మౌలానా ఎం.డి ముజామిల్ హుస్సేన్,ఎం.డి అబ్బాస్,ఎం.డి మజార్ తదితరులు పాల్గొన్నారు.


## నాంచారమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు



నాంపల్లి,హైదరాబాద్,మే01హిందుస్థాన్ మీడియా

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలంలోని పిలయ్ పల్లి గ్రామంలో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ప్రసిద్ధ ఆరాధ్య దైవం ఎరుకల నాంచారమ్మ తల్లి జాతర ఉత్సవాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుతాడి రాములు,కూతాడి కుమార్,ఏకలవ్య ఎరుకల కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ కురాకుల కృష్ణ,మార్కెట్ డైరెక్టర్ బుద్ధ సత్యనారాయణ, ఆదివాసి కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి సిల్మర్తి శేఖర్,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఎం.శ్యామల,కృష్ణ తదితరులు పాల్గొని నాంచారమ్మ తల్లి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కురాకుల కృష్ణ మాట్లాడుతూ..ఎరుకల నాంచారమ్మతల్లి ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ప్రసిద్ధ ఆరాధ్య దైవం అని,తెలంగాణ ప్రాంతంలో ఎక్కువగా పూజింపబడుతోందన్నారు. ఈమెను శక్తి స్వరూపిణిగా భావించి భూదాన్ పోచంపల్లి,పిల్లాయిపల్లి, కోదాడ తమ్మర ప్రాంతాలలో వార్షిక జాతరలు,ప్రత్యేక పూజలు అత్యంత ఘనంగా నిర్వహిస్తారని, నాంచారమ్మతల్లి భక్తుల కోర్కెలు తీర్చే తల్లిగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. అమ్మవారిని దర్శించుకొన్నవారిలో యేకలవ్య ఎరుకల సంఘం నాయకులు సత్యనారాయణ, రాములు,కుమార్, శేఖర్, డి.కృష్ణ,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



మందమర్రి,మే01హిందుస్థాన్ మీడియా

ఆది జాంబవ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, పట్టణ ఎస్ఐ గోపతి నరేష్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు తుంగపిండి శంకర్,అధ్యక్షులు కంబాల రాజనర్సు,వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్, ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు, ఉపాధ్యక్షులు తుంగపిండి శ్రీనివాస్, దాసరి ఎల్లారం, ఆసం కొమురయ్య,నాయిని శంకర్,అధికార ప్రతినిధి ఉప్పులేటి నరేష్,ప్రచార కార్యదర్శి కలవల సురేష్ తదితరులు పాల్గొన్నారు.